ఉపాధి కూలీలకు వసతుల కల్పన

కూలీలకు వసతులు కల్పించిన అధికారులు

కందుకూరు , మార్చి 15 : 'ఉపాధి కూలీలకు వసతి లేవి' అని శనివారం నమస్తే తెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి అధికారులు స్పందించారు. ఆది వారం మండల పరిషత్ అధికారి బానోతు సరిత మాట్లాడుతూ ఉపాధి కూలీలకు అన్ని వసతులు కల్పిం చామని తెలిపారు. కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు వసతులను కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటికి ప్రతి కూలీకి రూ. 2వేలు చెల్లిస్తున్నామని, ఇతర వసతుల కల్పనకు గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిస్తున్నట్లు వివరించారు .టెంట్లు, మెడికల్ కిట్లు ,తాగునీరు, పనిచేసే ప్రదేశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎక్కడైనా వసతుల కల్పనలో నిర్లక్ష్యం చేస్తే తన దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. ఏర్పాటు చేసే బాధ్యత గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం అప్పగించినట్లు వివరించారు.

ఆత్మహత్యలు చేసుకోవద్దు

పేదలకు సరుకులు పంపిణీ చేస్తున్న రాము

మన్సురాబాద్, మార్చి 15: ఆకలితో ఎవరు ఆత్మ హత్యలు చేసుకోవద్దన్న కారణంతోనే కరోనా సమయంలో ప్రారంభించిన సేవా కార్యక్రమాలను నేటి వరకు కొనసాగిస్తూ పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని సామాజిక కార్యకర్త దోసపాటి రాము తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి రాక్ హిల్స్ కాలనీలోని రైస్ ఏటీఎం వద్ద శనివారం నిరుపేదలకు ఆయన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు రైస్ ఏటీఎం అండగా ఉంటుందని తెలిపారు. ఐదు సంవత్సరాలుగా లక్షలాది మందికి నిత్యావసర సరుకులు అందచేయడమే కాకుండా ఉపాధి అవకాశాలను కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు రాఘవేందర్, సూర్య, రాఘవ్ పాల్గొన్నారు.

రాచకాల్వ సర్వేను పూర్తి చేయండి

రాచకాల్వపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, మార్చి 15: సాహెబ్‌నగర్ శివారులోని రాచకాల్వ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం సంబంధిత అధికారులతో తన కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చారిత్రక నేపథ్యం కలిగిన రాచకాల్వ చాలా చోట్ల కబ్జాలకు గురవుతుందన్నారు. నూతనంగా చేసిన వెంచర్లు కాల్వను అందులో కలుపుకున్నట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. తద్వారా వరదనీరు వెళ్లే దారిలేక ముంపు ప్రాంతంగా మారుతుందన్నారు. కొత్త కాలనీల ఏర్పాటుతోపాటు, జనాభా పెరుగుతున్న నేపథ్యంలో వరదనీరు వెళ్లేందుకు రాచకాల్వ అవసరం ఉందన్నారు. కబ్జాలను తొలగించి కాల్వ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో హయత్‌నగర్ తహసీల్దార్ జానకి, ఇరిగేషన డీఈ శుక్లజ, ఏఈ సతీశ్, సర్వేయర జ్యోతి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అరవింద్‌రెడ్డి, శివారు కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

కాప్రా,మార్చి 15: నిరుపేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఏఎస్‌రావు నగర్ డివిజన్ అణుపురం కాలనీ సమీపంలోని మసీదులో రంజాన్ సందర్భంగా రియాజ్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం మహిళలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నిత్యాసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకొని ఎన్నో సంవత్సరాలుగా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న రియాజ్‌ను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను ముమ్ముందు కొనసాగించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సోమ శేఖర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, బేతాళ బాలరాజు, కుమార స్వామి, మణెమ్మ, రహీం తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల సేవలు స్ఫూర్తిగా తీసుకోవాలి

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

మలక్ పేట, మార్చి 15: మహనీయుల ఆశయ సాధనకు యువత కృషి చేయాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య సూచించారు. తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న నిర్వహించనున్న మహనీయుల జయంతి ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను శనివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు జాతికి, సమాజానికి ఎంతో సేవ చేశారని, వారి సేవలను స్ఫూర్తిగా తీసుకొని యువత వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మేడి రాజన్న, సంయుక్త కార్యదర్శి నిర్మల సతీశ్ మహాజన్, ప్రధాన కార్యదర్శి కూరెళ్ల ఉదయ్ కుమార్, సభ్యులు వీరేందర్, సాత్విక్, అనిల్, ఉదయ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

గోరక్షణతోనే ధర్మ పరిరక్షణ

శబరిమల అయ్యప్ప ఆలయం వద్ద బాలకృష్ణ గురు స్వామి

సైదాబాద్ మార్చి 15: గోవును రక్షించాలని, జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్ర శబరిమల చేరుకుందని బాలకృష్ణ గురుస్వామి తెలిపారు. గత డిసెంబర్ 22వ తేదీన నగరంలోని బషీర్ బాగ్ అమ్మవారి ఆలయంలో ఇరుముడి కట్టుకొని గో మాతా తో కలిసి శబరిమల అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకున్నామని తెలిపారు. 169 రోజులుగా చేస్తున్న పాదయాత్ర ఈనెల 27న కన్యాకుమారికి చేరుకుంటుందని, అక్కడ బహిరంగ సభను నిర్వహించిన అనంతరం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి పాదయాత్ర ముగిస్తుందని, గోరక్షణతోనే ధర్మ పరిరక్షణ సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

17న తుక్కుగూడ తైబజార్ వేలం

బడంగ్ పేట్, మార్చి 15 : తుక్కుగూడ మున్సిపాలిటీ తైబజార్ వేళం ఈనెల 17న నిర్వహించనున్నట్లు కమిషనర్ వాణి రెడ్డి తెలిపారు. వేలంలో పాల్గొనే వాళ్లు ఉదయం 9 గంటలకు మున్సిపల్ కార్యాలయానికి రావాలన్నారు. ఏవైనా సర్టిఫికెట్లు ఇవ్వను వాళ్లు ఉంటే 9 గంటల లోపు ఇవ్వాలన్నారు. ఇప్పటికే డీడీలు ఇచ్చినవాళ్లు వేలం సమయానికి రావాలని సూచించారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బడంగ్‌పేట్, మార్చి 15: మహేశ్వరం మండలంలో తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజు కు చేరాయి. శనివారం అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాదిగ లకు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. మాదిగ ఉప కులాలకు సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతి గ్రామంలో మాదిగ మాదిగ ఉపకులాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే మాదిగ మాదిగ కులాలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు రావుగల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్ట గల ప్రశాంత్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల ఇన్‌చార్జి బక్కని రవి, మాదిగ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర గణేశ్ మాదిగ, మహేశ్వరం ఎంఎస్పీ మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి అర్జున్ మాదిగ,తిరుమల కృష్ణ మాదిగ,ఎర్ర శేఖర్ మాదిగ,జోగు శ్రీను మాదిగ యాచారం దశరథ మాదిగ,మంగళపల్లి సుమన్ మాదిగ, ఆలేటి భాస్కర్ మాదిగ, గూడెపు శీను మాదిగ, ఎర్ర రాజు మాదిగ, ఏనుగుల రాములు మాదిగ, ఎర్ర శేఖర్ మాదిగ తదితరులు ఉన్నారు.

పార్కులను సద్వినియోగం చేసుకోవాలి

బీఎన్‌రెడ్డినగర్‌లో పార్కును పరిశీలిస్తున్న మధుయాష్కీ, డీసీ తిప్పర్తి యాదయ్య

వనస్థలిపురం, మార్చి 15 : నూతనంగా నిర్మించిన పార్కులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. శనివారం బీఎన్‌రెడ్డినగర్‌లో నూతనంగా నిర్మించిన పార్కును డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్యతో కలిసి పరిశీలించి వాకర్లు, స్థానికులతో మాట్లాడారు. అనంతరం కాలనీవాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కులు ఆరోగ్యాన్ని, ఆహ్లాదాన్ని పంచుతాయన్నారు. అధికారులు పార్కుల నిర్వహణపై దృష్టిపెట్టాలని సూచించారు. రిజిస్ట్రేషన్ల బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 118 జీవోతో ప్రయోజనం ఉండదన్నారు. కాలనీ నాయకులతో నివేదిక తయారు చే యించి సీఎంను కలుస్తామన్నారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ఏఐ కోర్సులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ చింతల అరుణ

మన్సురాబాద్, మార్చి 15: ఆధునిక సాంకేతికతను విద్యార్థులు అందిపుచ్చుకొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సూచించారు. నాగోల్ డివిజన్ పరిధి జైపురి కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఏఐ కోర్స్ బోధనలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఐ టెక్నాలజీని అందిపుచ్చుకోవడం ద్వారా ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులతో పోటీపడే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చేరుకుంటారని తెలిపారు. ప్రాథమిక స్థాయిలోనే ఏఐ ద్వారా చేపడుతున్న బోధనల వలన విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామారావు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రవీందర్ రాజు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, నాగోల్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం లక్ష్మీదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు అనంతరెడ్డి, మలేశ్, రమాదేవి, సుధారాణి పాల్గొన్నారు.

అఖిలపక్ష నాయకులను కలువని మంత్రి

అఖిలపక్ష నాయకులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్

కందుకూరు ,మార్చి 15 : అఖిలపక్ష నాయకులను మంత్రి శ్రీధర్ బాబు కలవ లేదు. అఖిపక్ష నాయకులను బుజ్జగించడానికి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రత్యేక అధికారి శేషాద్రి వద్దకు తీసుకెళ్తానని అఖిలపక్ష నాయకులను సముదాయించారు. మండల పరిధిలోని నేదునూరు గ్రామాన్ని ఫోర్త్‌సిటీలో కల్పడం లేదని అందుకు నిరసనగా గ్రామస్తులు అంత ఏకమై అఖిలపక్షం ఏర్పాటు చేసి ఆందోళన చేపట్టారు . తమ గ్రామాన్ని ఫోర్త్‌సిటీలో కలపాలని ఆందోళన చేపట్టారు. అందులో భాగంగా ఆ గ్రామానికి చెందిన వందలాది మంది అఖిలపక్ష నాయకులు శనివారం ఉదయం మంత్రి శ్రీధర్ బాబును కలవడానికి హైదరాబాదు వచ్చారు. ఆయన నివాసంలో కలవడానికి గ్రామస్తులు ప్రయత్నించగా వారిని కలవకుండా మంత్రి శ్రీధర్ బాబు వెళ్లిపోయారు. దీంతో అఖిలపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అక్కడ నుంచి వెళ్లి వస్తుండగా ,మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వారిని సముదాయించి ఈ సమస్యను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అసెంబ్లీ లో బడ్జెట్ సమావేశాలు నడుస్తున్నందున అత్యవసరంగా వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఫోర్త్ సిటీలో కలపడానికి కృషి చేస్తానన్నారు. రెండు నిమిషాలు సమయం ఇవ్వలేకపోవడంపై విచారం వ్యక్తం చేశారు.

అంధుల ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని మూసేయొద్దు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఫెడ్ సంస్థ ప్రతినిధులు

సైదాబాద్, మార్చి 15 : సికింద్రాబాద్ లోని అంధుల (దివ్యాంగుల) ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని మూసివేసే ప్రయత్నాలను ఆపాలని కోరుతూ ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్ ది డిజేబుల్ (ఫెడ్) సంస్థ ఆధ్వర్యంలో ప్రతినిధులు శనివారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 30 సంవత్సరాలుగా అంధ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న కేంద్రాన్ని మూసివేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఎంతోమంది అంధులు ఇక్కడ ఉపాధ్యాయ శిక్షణ తీసుకొని డీఎస్సీలో తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని, సంస్థను మూసి వేయడం ద్వారా అంధులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. కేంద్రాన్ని గతంలో నిర్వహించిన మాదిరిగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి కిషన్ రెడ్డి తన నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న దివ్యాంగుల ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని కొనసాగే విధంగా చర్యలు తీసుకుంటానని, అందుకు అవసరమైన కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడ్ సంస్థ చైర్మన్ గంగారం, అధ్యక్షుడు గోపాల్ రావు,గంగాధర్, మహేశ్ అనీల్, శేషారావు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువు ఆక్రమణల తొలగింపు

మట్టిని తొలగింపజేస్తున్న అధికారులు

పహాడీ షరీఫ్, మార్చి 15 : రాత్రికి రాత్రే చెరువు పరీవాహక ప్రాంతాల్లో మట్టిని పోస్తూ ఆక్రమణలకు పాల్పడేందుకు చేస్తున్న ప్రయత్నాలపై నమస్తేలో ప్రచురితమైన కథ నం పై అధికారులు స్పందించారు. జల్‌పల్లి పెద్ద చెరువు మధ్యలో వేసిన రహదారి పై వేసిన మట్టిని ధ్వంసం చేయించారు. స్పం దించిన ఇరిగేషన్ ఏఈ వీరేందర్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్, బాలాపూర్ తహసీల్దార్ ఇంద్ర దేవి, డిప్యూటీ తహసీల్దార్ మణిపాల్ రెడ్డి, ఆర్ఈ మహమ్మద్ జమీల్, మున్సిపల్ అధికారులు శనివారం పెద్దచెరువును సందర్శించారు. ఆక్రమణలను చూసి ఆశ్చర్యపోయారు. వెంటనే చర్యలు తీసుకున్నారు. ఓ వాహనంతో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పహాడీ షరీఫ్ పోలీసులకు అప్పగించారు. అక్రమ నిర్మాణాలను తొలగించి కబ్జాదారులపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూ ములు, చెరువు కుంటలు, నాళాలు, కబ్జా చే సే వారి పై కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు పడేలా చేస్తామన్నారు, ప్రజలు కూడా భూ ములు కొనే ముందు విచారణ చేసి తీసుకోవాలని ప్రభుత్వ భూములు, చెరువు కుంటలు భూములు కొనుగోలు చేయవద్దన్నారు.

అయ్యప్ప ఆలయానికి విరాళం

రామంతాపూర్,మార్చి 15: రామంతాపూర్‌లో అయ్యప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సుప్రయూత్ అసోసియేషన్ చైర్మన్ గడ్డం సాయికిరణ్ లక్ష రూపాయలు విరాళాన్ని శనివారం అందజేశారు. ఆలయ ప్రతినిధులు ఆయన కు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు అల్పాహారం

ఆర్కే పురం, మార్చి 15 : లయన్స్ క్లబ్ వనస్థలి క్రాంతి వనస్థలిపురం ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చిత్రాలేవుట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం శాంతినికేతన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న మానసిక వికలాంగులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సంతాపూర్ రామచంద్రారావు, శోభ దంపతుల మనువడు జన్మదినం సందర్భంగా అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సంతాపూరు రామచంద్రారావు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా రెండు దశాబ్దాలుగా సమాజ సేవ చేస్తున్నట్లు, విద్యార్థులకు చదువుల కోసం ఆర్థిక సహాయం,ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు నిత్యావసరాల అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా లయన్స్ క్లబ్ ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్ లయన్ సాధు శ్యాం ప్రసాద్, జోన్ 3 చైర్మన్ లయన్ మార్తి వాసుదేవ రావు, కేంద్ర కల్చరల్ సంస్థ సభ్యులు లయన్ డా. మారంరాజు రామచంద్ర రావు, వనస్థలి క్రాంతి క్లబ్ అధ్యక్షుడు , శాతవాహన నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లయన్ నందిరాజు లక్ష్మీ నారాయణ, కార్యదర్శి లయన్ సాధు కృష్ణ కిశోర్ ,కోశాధికారి లయన్ నాగవరం మహేశ్‌కుమార్, శాంతినికేతన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతక అవార్డుకు ఉషాకిరణ్ ఎంపిక

చంపాపేట, మార్చి 15: ప్రముఖ సామాజిక విద్య, రాజకీయవేత్త, ఆదివాసి, ఏకలవ్య నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్‌టీఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వల్లభాయ్ ఉషాకిరణ్ మహిళా సాధికారత అవార్డు 2025 కు ఎంపికైనట్లు, యామిని స్టూడియో ఫౌండేషన్ చైర్మన్ యామిని కనకతార శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 10 సంవత్సరాల కాలంలో వేలాది మంది మహిళ నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ అందించి, ఆదివాసి సామాజిక సంస్కృతిని కాపాడటానికి కృషి చేసినందుకు గాను వీరిని ఎంపిక చేసినట్లు అమె పేర్కొన్నారు. తమ సంస్థ ప్రతి సంవత్సరం ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సెలబ్రేషన్లలో భాగంగా 2025 సంవత్సరానికి గాను 15 మందిని మహిళా సాధికారత సాధించడానికి కృషి చేసిన వారిని ఎంపిక చేస్తామని వివరించారు. ఈనెల 17వ తేదీన ఈ అవార్డును రవీంద్రభారతిలో మహిళా మంత్రితో అందించనున్నట్లు తెలిపారు.

ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ జవాబుపత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ మూడు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షల జవాబుపత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పన చెల్లించి వచ్చే నెల 7లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

బీఈడీ రీవాల్యూయేషన్ ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 15 : ఓయూ పరిధిలోని బీఈడీ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను శనివారం విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నవంబర్‌లో జరిగిన బీఈడీ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాక్ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవాలని తెలిపారు.

ప్రీ పీహెచ్‌డీ పరీక్షా ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని ప్రీ పీహెచ్‌డీ(పీహెచ్‌డీ కోర్స్ వర్క్) పరీక్షా ఫీజు స్వీకరణ గడువు పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ఫ్యాకల్టీల ప్రీ పీహెచ్డీ రెగ్యులర్, బ్యాక్‌లాక్, వన్ టైంచాన్స్ పరీక్షా ఫీజును ఈ నెల 24లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. పరీక్షలను ఏప్రిల్ నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని తెలిపారు.

బీబీఏ పరీక్షా తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలో బీబీఏ పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీబీఏ(రెగ్యులర్) ఐదో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 18 నుంచి నిర్వహించనున్నట్లు గతంలో ప్రకటించామని, అదే తేదీ నుంచి పరీక్షలను ప్రారంభిస్తున్నప్పటికీ ఇతర పరీక్షల తేదీలను మార్చినట్లు పేర్కొన్నారు. తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని పేర్కొన్నారు.

వివిధ సైకాలజీ కోర్సుల పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని వివిధ సైకాలజీ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫిల్ ఇన్ క్లినికల్ సైకాలజీ, ఎంఫిల్ ఇన్ రిహాబిలిటేషన్ సైకాలజీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ రెగ్యులర్, పీఎస్సైడీ క్లినికల్ సైకాలజీ మొదటి సంవత్సరం రెగ్యులర్, ప్రొఫెషనల్ డిప్లొమా ఇన్ క్లినికల్ సైకాలజీ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 20 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని పేర్కొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చర్లపల్లి, మార్చి15: చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ కాలనీ సంక్షేమ సం ఘం అధ్యక్ష, కార్యదర్శులుగా యావపురం రవి, మొగిలి కరుణాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. కాలనీ ఉపాధ్యక్షులుగా సయ్యద్ సాదిక్, బైరాంకొండగోపాల్‌యాదవ్, మచ్చ మహేందర్‌గౌడ్, కోశాధికారిగా బొల్లంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, సహాయ కోశాధికారిగా ఏర్పుల సాయివివేక్, సహాయ కార్యదర్శులుగా మేడిపల్లి శ్రీశైలం, బైరంగోని వెంకటేశ్‌గౌడ్, సిద్దగొని నాగరాజుగౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మహ్మద్ జహింగీర్‌పాషా, చింతల కొండల్‌రెడ్డిలు ఎన్నికయ్యారు.